TELUGU NEWS TIMES
# తెలుగు న్యూస్ టైమ్స్
జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony,
Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 249 | సోమవారం 30 డిసెంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper

## సీఎం స్టాలిన్ కార్యకర్తలకు దిశానిర్దేశం




**విల్లివాకం న్యూస్:** తమిళనాడు ముఖ్య మంత్రి ఎం.కె. స్టాలిన్ పూర్తయిన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించేందుకు, కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసేందుకు తమిళనాడు వ్యాప్తంగా పలు జిల్లాల్లో పర్యటి స్తున్నారు. ఇక 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే 200 నియోజకవర్గాల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ విషయంలో డీఎంకే నిర్వాహకు లను కలిశారు. అధికారులతో సంప్రదింపుల సమావేశాల్లో కూడా పాల్గొన్నారు. టుటికోరిన్‌లో రూ. 32 కోట్ల విలువైన మినీ టైడల్ పార్క్‌ను ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ప్రారంభించారు.

## విజయ్‌ను ముఖ్యమంత్రిగా చేయడం మా లక్ష్యం: బుస్సి ఆనంద్



**అన్నానగర్ న్యూస్:** తమిళగ వెట్రి కలగం పార్టీ అభివృద్ధి, ప్రణాళికల దిశగా రాష్ట్ర వ్యాప్తం గా సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో తిరువణ్ణామలై జిల్లా సెయ్యూరు, ఆరణి, పోలూరు, వందవాసి, కలసప్పక్కం, కిప్పెన్న త్తూరు నియోజకవర్గాల్లో పార్టీ నిర్వహించిన సమావేశాలకు ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్ హాజరయ్యారు. సమావేశంలో పార్టీ కార్య నిర్వాహకులు, మహిళా టీమ్ సభ్యులు, క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడిన బుస్సి ఆనంద్, 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని పార్టీ శ్రేణులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. "పార్టీ అధ్య క్షుడు విజయ్‌ను తమిళనాడు ముఖ్యమంత్రిగా చేయడం మా ప్రధాన లక్ష్యం. వచ్చే 15 నెలల కాలంలో రాత్రింబవళ్లు శ్రమించి, 234 నియోజ కవర్గాల్లో విజయ్ సూచించిన అభ్యర్థులకు మద్దతు తెలపాలి," అని ఆయన అన్నారు. అదనంగా, ఎన్నికల సమయం దగ్గర పడుతు న్నందున, పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని, విజయ్ విధానాలు, కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

# 50 వేలమందితో భద్రత..



మహా కుంభమేళాకు ప్రయాగ్ రాజ్ సిద్ధమవు తోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40 కోట్ల మంది వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమ య్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం తన 'మన్‌కీ బాత్'లో మహా కుంభమేళాను ప్రస్తావించారు. దీన్ని ఐక్యతా మేళాగా పేర్కొన్నారు. ఆధ్యాత్మికత, సంస్కృతి, భద్రత, ఆధునికతల మేళవింపుగా ఈ వేడుకను నిర్వహిం చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సాంస్కృతిక శాఖ తెలిపింది. దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించింది.

- భద్రత కోసం పారామిలిటరీ బలగాలు సహా 50 వేల మంది సిబ్బంది మోహరింపు
- కృత్రిమ మేధ సాంకేతికతతో కూడిన 2700 కెమెరాల ఏర్పాటు.. తొలిసారి అండర్‌వాటర్ డ్రోన్ల వినియోగం
- పోలీస్ స్టేషన్‌లలో సైబర్ హెల్ప్ డెస్క్‌లు, 56 మంది సైబర్ వారి యర్ల బృందం అందు బాటులో
- కుంభమేళా సమాచారం తెలుసుకు నేందుకు 11 భారతీయ భాషల్లో ఏఐ చాట్‌బాట్
- శస్త్రచికిత్స, రోగనిర్ధరణ సౌకర్యాలతో కూడిన తాత్కాలిక ఆసుపత్రులు.. ఏకకాలంలో 200 మందికి చికిత్స అందించగల భీష్మ క్యూబ్ ఏర్పాటు
- 'నేత్ర కుంభ్' శిబిరం ద్వారా ఐదు లక్షల మంది యాత్రికులకు కంటి పరీక్షలు, మూడు లక్షలకుపైగా కళ్లద్దాల పంపిణీకి చర్యలు
- భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు వేలాది టెంట్లు, షెల్టర్లతో మహా కుంభ్‌నగర్ ఏర్పాటు.. గూగుల్ మ్యాప్స్‌తో అనుసంధానం
- మహా కుంభమేళా కోసం.. అండర్‌వాటర్ డ్రోన్లు
- మార్గనిర్దేశం చేసేందుకు హిందీ, ఇంగ్లీష్, ప్రాంతీయ భాషలతో కూడిన 800 బోర్డుల ఏర్పాటు
- 92 రోడ్ల పునర్నిర్మాణం, 17 ప్రధాన రహదారుల సుందరీకరణ పనులు తుదిదశకు.. అదేవిధంగా 30 తేలియాడే వంతెనల నిర్మాణం
- అవాంఛనీయ ఘటనలు జరిగితే సకాలంలో స్పందించేలా పకడ్బందీ ఏర్పాట్లు.. అత్యాధునిక బహుళ-విపత్తు ప్రతిస్పందన వాహనాల మోహరింపు
- అగ్నిప్రమాదాలను కట్టడి చేసేందుకు నాలుగు ఆర్టిక్యులేటింగ్ వాటర్ టవర్స్ వాహనాలు అందుబాటులో
- లైటింగ్ కోసం సౌరశక్తి, పునర్వినియోగ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, ఒకేసారి ఉపయో గించే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్‌పై నిషేధం
- దేశ సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యాన్ని ప్రదర్శిం చేందుకు ప్రయాగ్‌రాజ్‌లో 'కళాగ్రామ్' ఏర్పాటు

## తిరుపలైవనంలో పూర్వ విద్యార్థుల సమావేశం

**పొన్నేరి న్యూస్ :** తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సర్కిల్ పరిధిలోని తిరుపలైవనం గ్రామంలో 25 సంవత్సరాల క్రితం (1998-1999) చదివిన పూర్వ విద్యార్థుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కలిసి తమ పాఠశాలకు తిరుక్కురల్ సౌండ్ కిట్ అందజేయడం తో పాటు పాఠశాల పరిసరాలను శుభ్రపరిచి, చిత్రించారు. ఈ సందర్భంగా 1998-1999లో ఉపాధ్యాయురాలిగా పనిచేసిన వీరచెల్విని ముఖ్య అతిథిగా ఆహ్వానించి సన్మానించారు. ఆమె మాట్లా డుతూ, పూర్వ విద్యార్థులను మళ్లీ కలవడం ఎంతో సంతోషంగా ఉందని, అందరూ జీవితంలో విజయవంతంగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి చెన్నై, కాంచీపురం, ఆంధ్రప్రదేశ్




ప్రాంతాల నుండి పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. చివరగా అందరూ స్మారక ఫోటోలు తీసుకుని, డ్యాన్స్ చేస్తూ, ఆనందంగా కార్యక్రమాన్ని ముగించారు.

## చెస్ పోటీలు మానవుని మేధాశక్తిని పెంచుతుంది



**వేలూరు న్యూస్:** చెస్ పోటీలు మానవుని మేధాశక్తిని పెంచుతుందని కాట్పాడి తాలుకా చెస్‌అసోషియేషన్ సభ్యు అభయకుమార్ జైన్ తెలిపారు. కాట్పాడిలోని ప్రవేటు కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వ హించారు. ఈ పోటీలు పాఠశాల విద్యా ర్థులు, పెద్దలకు వేర్వేరుగా నిర్వహించారు. వీటికి కాట్పాడి తాలుకా చెస్ అసోషియేషన్ కార్య దర్శిమనోహరన్ అధ్యక్షత వహించగా ఆయన ప్రారంభించి ప్రసంగించారు. పాఠశాల విద్యార్థు లుతరచూ ఇటువంటి చెస్ పోటీల్లో కలుసు కునే విధంగా తల్లిదండ్రులు పోత్సహించాల న్నారు. ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ విద్యపై శ్రద్ధవహిస్తున్నారని విద్యార్థులకు క్రీడలపై కూడాఆకశక్తి పెరిగే విధంగా అవగా హన కల్పించాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికిబహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అద్యక్షు లు రాజశంకర్, కోశాధికారి ప్రకాష్ రాయ వేలూరు చెస్ అసోషియేషన్ అధ్యక్షులు రవి చంద్రనాద్, కార్యదర్శిమణికండస్వామి, బినో రాజామణి, బాల గణేశన్, రవి పాల్గొన్నారు.

# సుక్కుకాఫీ వ్యాపారంలో లూయిస్ రాజా

**విల్లివాకం న్యూస్:** 1 జనవరి1985 నుండి, లూయిస్ రాజా దాదాపు 40 సంవత్సరాలుగా ప్రజలకు (ప్రత్యేకంగా ద్విచక్ర వాహనం) ట్రాలీలో ప్రతి దుకాణానికి మరియు ప్రజలకు ఉదయం మరియు సాయంత్రం రెండుపూటలా సుక్కు కాఫీని విక్రయిస్తున్నాడు. రెడ్ హిల్స్, పడియాన ల్లూరు, తీర్థకిరియంపట్టు, పంట్‌లైన్‌తో సహా పలు ప్రాంతాల్లో ఆయన సుక్కు కాఫీని తాగని వారు ఉండరన్నంతగా ప్రాచుర్యం పొందింది. సుక్కు కాఫీ ఎలా తయారు చేస్తారు? అని మేం అతనిని బెనిఫిట్స్ గురించి అడిగితే ఉదయం, సాయంత్రం అల్లం, కారం, బెల్లం, తాన్య మిక్స్ చేశాం. సుకు



కాఫీ తాగడం త్రేనుపు, గొంతు నొప్పి, పిత్తం మరియు తలనొప్పి వంటి వివిధ వ్యాధులకు కూడా అద్భుతమైన ఔషధం. నేను రోజూ 300 బ్యాగ్స్ పైగా కాఫీని విక్రయిస్తున్నాను. ఈ సుక్కుకాఫి ద్వారా అనేక వ్యాధులు నయమ య్యాయి. సుక్కు కాఫీ పాలు కలిపి ఇస్తున్నాను. 5 సంవత్సరాలకు పైగా నా కొడుకు బాలాజీ కూడా సుక్కు కాఫీ తయారు చేసి విక్రయిస్తున్నాడు. తను ఒక ప్రాంతానికి వెళ్తే నేను మరో ప్రాంతానికి వెళ్లి అమ్ముతాను. దీని ద్వారా గణనీయమైన ఆదాయం వస్తోందన్నారు. సుక్కు కాఫీతో పాటు వేడి వేడి నల్ల ముక్కు బఠానీ సుండల్ మరియు బిస్కెట్లను కూడా విక్రయిస్తారు. సుక్కు కాఫీని చాలా మంది కొనుగోలు చేస్తారు.

# పొంగల్ బహుమతిలో రూ.1,000 లేని కారణంపై మంత్రి వివరణ

**అన్నా నగర్ న్యూస్:** తమిళనాడు ప్రభుత్వం పొంగల్ పండుగ సందర్భం గా ప్రతి ఏడాది రేషన్ కార్డుదారులకు ప్రత్యేక బహుమతులు అందిస్తూ వచ్చింది. ఈ సారి జనవరి 15, 2025న జరగనున్న పొంగల్ పండుగను పురస్కరించుకుని బహుమతుల వివరాలను ఇటీవల ప్రకటించింది. ఈ ఏడాది బహుమతులలో 1 కేజీ తీపి బియ్యం, 1 కేజీ పంచదార, చెరకుతో కూడిన ప్రత్యేక ప్యాక్‌ను ఉచితంగా అందించనుంది. కానీ గత సంవత్సరంలో ఇవ్వబడిన రూ.1,000 నగదు బహుమతిని ఈ ఏడాది పొందుపరచకపోవడం ప్రజల్లో నిరాశ కలిగించింది. ఈ విషయంపై మంత్రి తంగం తనరాసు మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు, విపత్తుల నిర్వహణ ఖర్చులు వల్లనే నగదు బహుమతిని ఇవ్వలేమని స్పష్టం చేశారు. "గత ఏడాది తుపానులు, వర్షాలతో సంభవించిన విపత్తుల నిర్వహణకు భారీగా రూ. 2,028



కోట్లు రాష్ట్ర నిధుల నుంచి ఖర్చు చేయాల్సి వచ్చింది. కేంద్రం నుండి కోరిన రూ. 37 వేల కోట్లకు బదులు కేవలం రూ. 276 కోట్లు మాత్రమే అందాయి. రాష్ట్ర ఆర్థిక స్థితి దృష్ట్యా నగదు బహుమతిని కొనసాగించలేకపోయాము," అని పేర్కొన్నారు.

## బాక్సింగ్ మ్యాచ్ ప్రారంభించిన బాక్సర్ దేవరాజన్



**విల్లివాకం న్యూస్:** అత్తిపట్టు పంచాయతీ రాష్ట్ర స్థాయి పురుషులు మరియు మహిళల ఆహ్వాన బాక్సింగ్ మ్యాచ్‌కు అర్జున అవార్డు గ్రహీత ఒలింపిక్ బాక్సర్ దేవరాజన్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తిరువళ్లూరు జిల్లా అత్తిపట్టు పంచాయతీలోని కలైంజర్ ఎరీనాలో రాష్ట్ర స్థాయి పురుషులు మరియు మహిళల ఆహ్వాన బాక్సింగ్ పోటీలు చెన్నై జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ మరియు మాసి ఫస్ట్ బాక్సింగ్ కప్ 2024 కోసం పోటీ ఆదివారం నుండి 31వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందులో జూనియర్ సబ్ జూనియర్‌తో సహా తొమ్మిది విభాగాల్లో 400 మందికి పైగా పురుష మరియు మహిళా బాక్సర్లు పాల్గొంటారు. అర్జున అవార్డు గ్రహీత ఒలింపిక్ బాక్సర్ దేవరాజన్‌తో కలిసి మాజీ బాక్సర్ శంకర్ మరియు మాసి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జై గణేష్ ఈ పోటీలు ప్రారంభించారు. మణి డేవిడ్ రమేష్ సహా పలువురు ప్రముఖ బాక్సర్లు పాల్గొన్నారు. వివిధ డివిజన్లలో నిర్వహించే బాక్సింగ్ పోటీలను ప్రారంభించి యువత మందు అలవాట్లకు దూరంగా శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు బాక్సింగ్ మ్యాచ్‌లలో ఎక్కువగా పాల్గొనేలా జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచనలు చేశారు.

# కొత్త సంవత్సరంలో సర్వ శుభాలు చేకూరుతాయి!



**విల్లివాకం న్యూస్:** కొత్త సంవత్సరంలో సర్వ శుభాలు చేకూరుతాయని వామ్ గ్లోబల్ అధ్యక్షులు తంగుటూరి రామకృష్ణ తెలిపారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్రేటర్ చెన్నై విభాగంలో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటయింది. ఈ కార్యక్రమాన్ని వినాయకుని పూజతో ప్రారంభించారు. మహిళలందరూ ఉత్సాహంగా పాటలు, పూజలు, నృత్యాలు, తంబోలా, లక్కీ డిప్స్ వంటి అనేక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. మహిళా విభాగం అధ్యక్షులు శ్రీలత ఉపేంద్ర ఆధ్వర్యంలో వామ్ గ్లోబల్ ఫస్ట్ లేడీ తంగుటూరి రమాదేవి, గ్రేటర్ చెన్నై ఫస్ట్ లేడీ బెల్లంకొండ హైమావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది కొత్త సభ్యత్వం తీసుకున్నారు. అతిథులుగా తంగుటూరి రామకృష్ణ, బెల్లంకొండ సాంబశివరావు విచ్చేశారు. చేత్ పేటలో గ్రేటర్ చెన్నై విభాగం అధ్యక్షులుగా వ్యాపారవేత్త జగదీష్ సింహం, కార్యదర్శిగా అల్లూరయ్య విఘ్నేష్, కోశాధికారిగా సత్యనారాయణ

తంగుటూరి రామకృష్ణ

నియమితులయ్యారు. వీరంతా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా వామ్ గ్లోబల్ అధ్యక్షులు తంగుటూరి రామకృష్ణ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరికీ సుఖ సంతోషాలతోపాటు ఆయురారోగ్యాలు కలగాలని, కులమత భేదాలు వైషమ్యాలు లేకుండా కొత్త సంవత్సరం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్రాంతి సంబరాలను భారీ ఎత్తున నిర్వహించ తలపెట్టినట్లు పేర్కొన్నారు. ఇందులో వివిధ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. దీని ద్వారా మహిళలు, పిల్లలలో నైపుణ్యాలను వెలికి తీసే వీలుంటుందన్నారు. అలాగే గంగిరెద్దు పూజలు, హరిదాసు వేషధారణలు ఉంటాయని తెలిపారు. అబుదాబి గ్లోబల్ కన్వెన్షన్ గురించి వివరించారు. ఇందులో వామ్ వివిధ విభాగాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న 'శ్రీపాద కథలు... గోదావరి గలగలలు'



**విల్లివాకం న్యూస్:** వేద విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'తరతరాల తెలుగు కవిత' ఉపన్యాస ధారావాహిక 156వ ప్రసంగ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. దీనికి చెన్నై, టీ.నగర్, విజయ రాఘవ రోడ్డులోని ఆంధ్ర క్లబ్, కృష్ణ హాలు వేదికయింది. ఇందులో 'శ్రీపాద కథలు... గోదావరి గలగలలు' అనే అంశంపై వక్త, విజయవాడ విశ్రాంత ఆంగ్లో పన్యాసకులు బొడ్డపాటి చంద్రశేఖర్ ఆసక్తికరంగా ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిబొడ్డపాటి చంద్రశేఖర్ ను అధ్యక్షులు జెకె రెడ్డి, కార్యదర్శి కందనూరు మధు శాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరిం చారు. ఈకార్యక్రమానికి నగరంలోని పలువురు సాహితీప్రియులు హాజరయ్యారు.








# ఘనంగా కాపు సేవా సమితి 'సంక్రాంతి సంబరాలు'

కాపు సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో మహిళలకు మూడు రకములైన పోటీలు వరుసగా వంటల పోటీలు, ముగ్గుల పోటీలు, పాటల పోటీలు చక్కగా నిర్వహించారు. ఇందులో అనేక మంది సభ్యులు ఉత్సాహంగా పాల్గొని తమ సత్తా చాటారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ పోటీలకు వంజరపు శివయ్య, వసుంధరా దేవి, రమాదేవి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. వంటల పోటీలలో పాల్గొన్నవారు వండి తెచ్చిన వంటలన్నింటిని సభికులు రుచిచూచి హర్షం వ్యక్తం





చేశారు. ప్రతి ఏడాది వలె ఈ సంవత్సరం కూడా 2025 తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. క్యాలెండర్‌ను వితరణగా అందజేసిన ఆకుల ప్రకాష్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అనేక మంది ఔత్సాహికులు తమ గాన మాధుర్యమును పాటల ద్వారా వెల్లడించారు. ఇవి సభికులను ఎంత గానో ఆకట్టుకున్నాయి. ఈ సభలో బహుమతులను ఒసంగిన వధాన్యులు తలైవాసల్ విజయ్‌కు, మరెందరో ప్రముఖులకు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ సంక్రాంతి సంబరాలు అధ్యక్షులు గూడపాటి జగన్మోహనరావు నిర్దేశకత్వంలో జరగడం ముదావహం. సభను ఆది నుంచి అంతం వరకు నిర్వహించి అందరిని ఆనందపరిచిన పి.ఆర్ కేశవులు చివరిగా వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని పలువురు తెలుగు ప్రముఖులు, ప్రజలు హాజరయ్యారు.



# అన్నామలైపై నిరసన వ్యక్తం చేసిన డీఎంకే ప్రముఖుడు

**అన్నానగర్ న్యూస్:** చెన్నైలోని అన్నా యూని వర్సిటీ క్యాంపస్‌లో ఇంజినీరింగ్ విద్యార్థినిపై జరిగిన అత్యాచారం తమిళనాడును కలచివేసింది. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, తమిళనాడు ప్రభుత్వాన్ని, బి.జె.పి రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై స్వయంగా కొరడా ఝులిపించి నిరసన తెలిపారు. అన్నామలై చేస్తున్న ఈ కొత్త పోరాటంపై రాజకీయ పార్టీల నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే, ఈ నిరసనను సోషల్ మీడియాలో ఎగతాళి చేశారు. ఈ నేపథ్యంలో అన్నామలైని డీఎంకే ఖండిం చింది. ఓ కౌన్సిలర్ భర్త తీవ్ర నిరసనకు దిగి వివా దం సృష్టించాడు. పాండియమ్మాళ్ తంజావూరు జిల్లా అయ్యంపేట మున్సిపాలిటీలో 3వ వార్డు కౌన్సిలర్. ఆమె భర్త రామ్





ప్రకాష్. డీఎంకేకు చెందిన వారు. అన్నామలై తనపై తానే కొరడా ఝులిపించిన ఘటన తమిళ నాడుకు పరువు తీసిన చర్య అని నిరసనలో ఆయన పాల్గొన్నారు. దీంతో ఆయన అయ్యంపేట బస్టాప్ సమీపంలో రోడ్డుపై బైఠాయించి అన్నా మలైకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తాను తెచ్చుకున్న 150 గుడ్లను తీసుకుని తలపై కొట్టుకుని పగలగొట్టడం ప్రారంభించాడు. కోడిగుడ్లు పగల గొడుతూ అన్నామలైకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బహిరంగ సభ వద్ద నిరసన కార్యక్రమం జరగడంతో కాసేపు తోపులాట జరిగింది.

# అన్నా యూనివర్సిటీ కేసు : దోషులందరినీ అరెస్ట్ చేయాలి



**గిండి న్యూస్:** అన్నా యూనివర్సిటీ విద్యార్థినిపై అత్యాచారం కేసులో జ్ఞానశేఖరన్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర సంయుక్త మంత్రి ఎల్.మురుగన్ పట్టుబట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అన్నా యూనివర్సిటీ బాధిత విద్యార్థికి న్యాయం చేయాలి. దోషులు ఎవరయినా కఠినంగా శిక్షించాలి. ఈ వ్యవహారంలో ప్రమేయమున్న నేరస్తులందరినీ అరెస్టు చేయాలి. ఒకరిని మాత్రమే దోషిగా నిర్ధారించడం కంటే సమగ్ర న్యాయ విచారణ నిర్వహించాలి.ఇతర కేసుల మాదిరిగా కాకుండా ఈ కేసును పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేయాలి. తమిళనాడు ప్రభుత్వం చేతకాకపోతే సీబీఐ కేసు తీసుకుంటుందని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణపై చెన్నైలో శిక్షణ కార్యక్రమం



**టి నగర్ న్యూస్ :** తమిళనాడులోని పర్యావరణ మరియు వాతావరణ మార్పుల విభాగం, నేషనల్ గ్రీన్ ఫోర్స్ ఆధ్వర్యంలో "పర్యావరణ పరిరక్షణలో మన పాత్ర" అనే అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సమన్వయకర్త మరియు జిల్లా గ్రీన్ కమిటీ సభ్యుడు తంగరాజ్ నేతృత్వంలో ఈ కార్యక్రమంలో 235 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చెన్నై తేనాంపేట జస్టిస్ బషీర్ అహ్మద్ సయ్యద్ మహిళా కళాశాలలో జరిగిన ఈ శిక్షణను సేలం పెరియార్ యూనివర్సిటీ విభాగాధిపతి డాక్టర్ ఇళంగోవన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, "మన అందరి భాగస్వామ్యం ద్వారానే పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చు" అని పేర్కొన్నారు. దక్షిణ చెన్నై జిల్లా ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ డాక్టర్ దినకరన్, ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను మరియు వాటి ప్రభావాలను సవివరంగా వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ తంగరాజ్ మిషన్ లైఫ్ ప్రతిజ్ఞ చేయించి, సుస్థిర జీవన విధానాలకు సంబంధించిన 7 ముఖ్యాంశాలను వివరించారు. జీవవైవిధ్య పరిరక్షణలో పక్షుల పాత్రపై డాక్టర్ రామ్ మనోహర్ చిత్ర ప్రదర్శనలు ఇచ్చారు. అలాగే, త్వరలో పర్యావరణ విద్యార్థుల కోసం క్షేత్ర పర్యటన నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ ఐ మ్యాగజైన్ ఎడిటర్ అలగరసన్, ప్రొఫెసర్లు పర్వీన్, ఇషాఫత్, చెన్నై ఎవర్ గ్రీన్ అరిమా సంఘ కార్యనిర్వాహకులు పాల్గొని విద్యార్థులకు పాఠ్యసామగ్రి పంపిణీ చేశారు.



# చంద్రబాబూ.. విజన్ అంటే అప్పులేనా?

## మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఫైర్

తెలుగు న్యూస్ టైమ్స్

విజన్ అంటే అప్పులు చేయడమేనా అని వైయస్‌ఆర్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అప్పుల్లో కూటమి ప్రభుత్వం దూసుకుపోతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇప్పటి వరకు ఎవరూ చేయని విధంగా కేవలం ఆరు నెలల కాలంలోనే ఏకంగా రూ.1,12,750 కోట్ల అప్పులతో టీడీపీ కూటమి ప్రభుత్వం ఒక సరికొత్త రికార్డ్ సృష్టించిందని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చురకలంటించారు. ఆర్థిక సంవత్సరం ముగింపునకు ఇంకా 3 నెలలున్నప్పటికీ ఇన్ని కోట్ల అప్పులు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని ఆయన గుర్తు చేశారు. గత వైయస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, వినాశనం చూశామంటున్న కూటమి పాలకులు, ఇప్పుడు తాము చేస్తున్న నిజమైన విధ్వంసాన్ని ఎలా సమర్థించుకుంటారని నిలదీశారు. ఆదివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

**అర్థం కాని పరిస్థితి:** అలవి కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం దక్కించుకున్న కూటమి ప్రభుత్వం, వైయస్సార్‌సీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా మారిందని పదే పదే ఆరోపణలు చేస్తోంది. తమ అనుకూల ఎల్లో మీడియా గత మా ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తోంది. మా హయాంలో రూ.14 లక్షల కోట్ల అప్పులు చేశామని పచ్చి అబద్ధాలు ప్రచారం చేశారు. కానీ, ఈ ఆరునెలల పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు, రుణాల కోసం కుదుర్చుకున్న ఒప్పందాలు, కమిట్‌మెంట్స్ చూస్తే రాష్ట్రాన్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కాని పరిస్థితి.

**ప్రతి నెలా అప్పులే. అయినా ఎల్లో మీడియా పలకదు:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రతి నెలా అప్పులే. అధికారం చేపట్టిన రెండు వారాల్లోనే జూన్ 24న రూ.6 వేల కోట్లు, జూలై 24న రూ.10 వేల కోట్లు, ఆగస్టులో రూ.3 వేల కోట్లు, సెప్టెంబరులో రూ.4 వేల కోట్లు, అక్టోబరులో రూ.6 వేల కోట్లు, నవంబరులో రూ.4 వేల కోట్లు, డిసెంబరులో రూ.9,237 కోట్ల అప్ప చేశారు. మా హయాంలో ప్రతిరోజూ రాష్ట్రం దివాలా తీస్తోందంటూ ఎల్లో మీడియా పెద్ద ఎత్తున కథనాలు రాసింది. మరి ఇప్పుడ కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులు వారికి కనిపించడం లేదా? ఆనాడు రాష్ట్రం శ్రీలంక అయిపోతోందంటూ రాశారు. మరి ఈ అప్పులపై ఎలా స్పందిస్తారు?.

**ప్రభుత్వ గ్యారెంటీ రుణాలు:** అదే కాకుండా ప్రభుత్వ గ్యారెంటీతో ఈనెల 20న ఏపీ మార్క్‌ఫెడ్, ఎన్సీడీసీ ద్వారా రూ.1000 కోట్లు, అదే మార్క్‌ఫెడ్ అదే ఎన్సీడీసీ ద్వారా ఈనెల 26న మరో రూ.1800 కోట్లు, జూలై 19న రూ.3200 కోట్లతో పాటు, వివిధ బ్యాంక్‌ల నుంచి పౌర సరఫరాల సంస్థ పేరుతో జూన్ 28న రూ.2 వేల కోట్ల అప్ప చేయగా, ఇప్పుడు ఏపీ ఎండీసీ ద్వారా మరో రూ.5 వేల కోట్లు.. అన్నీ కలిపి రూ.13 వేల కోట్ల అప్ప చేశారు.

**రాజధాని కోసం రూ.31 వేల కోట్ల అప్పు:** వాటితో పాటు, రాజధాని అమరావతి నిర్మాణం కోసం వరల్డ్ బ్యాంక్ ద్వారా రూ.15 వేల కోట్లు అప్పు తీసుకుంటున్నారు. ఇంకా హడ్కో ద్వారా రూ.11 వేల కోట్లు, జర్మన్ బ్యాంక్ ద్వారా మరో రూ.5 వేల కోట్లు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. అంటే అన్నీ కలిపి రాజధాని కోసం రూ.31 వేల కోట్ల అప్పు చేస్తున్నారు.

ఈ మూడు కేటగిరిల్లో కలిపి రాష్ట్ర మొత్తం అప్పు రూ.1,12,750 కోట్లు. అంత తక్కువ వ్యవధిలో ఇంత ఎక్కువ అప్పు చేసిన ఘనత ఒక్క చంద్రబాబుకే దక్కుతుంది. ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా మూడు నెలలు సమయం ఉంది. బడ్జెట్ పక్కన పెడితే గ్యారెంటీలు, నాన్ గ్యారెంటీల ద్వారా ఆఫ్ బడ్జెట్ బారోయింగ్ ఎంత ఉంటుందో ఏప్రిల్‌లో తేలుతుంది. కాగా, బడ్జెట్‌లో ద్రవ్యలోటును రూ.68,742 కోట్లుగా చూపింది.

**మా హయాంలోనే తక్కువ:** మా ప్రభుత్వం దిగిపోయేనాటికి రాష్ట్ర అప్పు రూ.7,21,918 కోట్లు అని కూటమి ప్రభుత్వం తేల్చింది. అందులో రూ.3,90,247 కోట్లు అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం 2014-19 మధ్య చేసిన అప్పు. అంటే మా ప్రభుత్వం చేసిన అప్పు 3 లక్షల కోట్ల చిల్లర మాత్రమే. చంద్రబాబు హయాంలో సగటు అప్పుల శాతం 22.6 కాగా, కోవిడ్ సమయాన్ని కూడా కలుపుకున్నా, మా హయాంలో సగటు అప్పుల శాతం 13.5 మాత్రమే. మరి ఎవరిది వ్యిధ్వంస పాలన?

**విజన్ డాక్యుమెంట్లతో చంద్రబాబు గారడీ:** తాను సీఎంగా ఉన్న ప్రతిసారి విజన్ డాక్యుమెంట్ల ఆవిష్కరణ ద్వారా తానో పెద్ద విజనరీ అని చంద్రబాబు ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో 1998, 2014లో.. ఇప్పుడు 2024లో. ప్రతిసారీ ఆ డాక్యుమెంట్లకు ఘనమైన పేర్లను, పెద్ద ఎత్తున తన అనుకూల మీడియాతో ప్రచారం చేయించుకోవడం చంద్రబాబుకు అలవాటు. తాజాగా విడుదల చేసిన విజన్%-%2047 డాక్యుమెంట్లో వెల్తీ, హెల్తీ, అండ్ హ్యాపీ ఆంధ్రా అని పేరు పెట్టుకున్నారు. ఈ లక్ష్యాల సాధనకు పది సూత్రాలు, పన్నెండు మార్గాలను అనుసరిస్తామని ప్రకటించుకున్నారు.

అంతకు ముందు 1998లో ప్రకటించిన విజన్-2020 డాక్యుమెంట్‌లోనూ 19 గ్రోత్ ఇంజన్లను ప్రస్తావించారు. అలాగే 2014లో ప్రకటించిన సన్ రైజ్ ఆంధ్రా రోలింగ్ ప్లాన్‌లో ఏడు మిషన్లు, అయిదు గ్రిడ్‌లు, అయిదు క్యాంపెయిన్ల ద్వారా లక్ష్యాలను సాధిస్తానని ప్రకటించారు. ఈ మూడు విజన్లకు ముందు 'మనసులో మాట' అనే పుస్తకంలో ఆయన ఆలోచనలను వెల్లడించారు. ఈ ఆలోచనల నుంచే ఈ విజన్లు వచ్చాయి. మరి ఆ విజన్లలో ఏ ఒక్క లక్ష్యాన్ని అయినా సాధించారా? కేవలం తనను తాను గొప్పగా చూపించుకోవడానికే ఈ ప్రచార హంగామా తప్ప, ఇందులో అమలులోకి వచ్చిన అంశాలు ఒక్కటైనా ఉన్నాయా?.

**మ్యానిఫెస్టో బాబుకు చిత్తు కాగితం:** వాస్తవానికి ఎన్నికల సమయంలో ప్రజల ముందు పెట్టే మేనిఫేస్టోనే ఏ పార్టీకైనా వారి విజన్ అవుతుంది. ప్రజలు కూడా మేనిఫేస్టోను చూసి, విశ్వసనీతయను చూసి ఓటేస్తున్నారు. కానీ చంద్రబాబు మాత్రం తన మేనిఫేస్టోను విజన్‌గా భావించడం లేదు. అందుకే ప్రతిసారీ ఇరవై ఏళ్ళ లక్ష్యాలతో డాక్యుమెంట్లను ప్రకటిస్తున్నారు.

చంద్రబాబు తాజా మ్యానిఫెస్టోలో సూపర్ సిక్స్ హామీలు. దానిలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ అని ప్రకటించారు. కూటమి పార్టీలు దీనితో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు హామీలు ఇచ్చి వారిని నమ్మించారు. ఇంట్లో కూర్చున్నా కూడా ఈ గ్యారెంటీలు వస్తాయని నమ్మి ప్రజలు ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయింది. మరి ఈ మేనిఫేస్టో అమలును ఏం చేస్తున్నారు?.

**ఆ హామీలన్నీ ఏమయ్యాయి?:** మేనిఫేస్టోలో ప్రకటించినట్లు యువతకు యువగళం-ఇరవై లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అని ప్రకటించారు. రాష్ట్రంలో ఎవరికైనా ఇది అమలు చేశారా? తల్లికి వందనం పేరుతో స్కూల్‌కు వెళ్ళే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామన్నారు. దీన్నే 'నీకు పదిహేను.. నీకు పదిహేను' అని ప్రచారం చేసుకున్నారు. అన్నదాత-సుఖీభవ అన్నారు. రైతులకు ఇరవై వేలు ఇస్తామన్నారు. ఎవరికైనా ఇచ్చారా? దీపం కింద ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్నారు. కానీ వారు అమలు చేసింది పావుదీపం, అంటే ఒక్క సిలెండర్ మాత్రమే ఇచ్చారు. ఆడబిడ్డకు నిధి పేరుతో ఏడాదికి రూ.18 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు దీనిపై మాట్లాడే పరిస్థితే లేదు. ఇక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నారు. ఎవరికైనా ఇది వచ్చిందా? కనీసం ఈ హామీల అమలుకు బడ్జెట్ ఏమైనా కేటాయింపులు చేశారా అంటే అదీ లేదు.

**'సూపర్ సిక్స్' కు ఏదీ కేటాయింపు?:** తల్లికి వందనం కింద 83 లక్షల మంది పిల్లలకు రూ.15 వేల చొప్పున మొత్తం రూ.12,450 కోట్లు కావాల్సి ఉంది. కానీ ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించింది మాత్రం రూ.5386 కోట్లు మాత్రమే. అంటే తల్లికి వందనం ఈ ఏడాది లేనట్టే. ఇంతకు ముందు మా ప్రభుత్వంలో అమ్మ ఒడి కింద బడికి వెళ్ళే పిల్లలు ఉన్న తల్లికి రూ.15 వేలు ఇచ్చాం. దీపం పథకం కింద 1.49 కోట్ల మంది అర్హులైన వారు ఉన్నారు. దీనికి గానూ రూ.3,955 కోట్లు అవసరం కాగా రూ.895 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే ఒక సిలెండర్‌కే పరిమితం చేశారు. ఆడబిడ్డ నిధి కింద 2,07,29,444 మంది మహిళలకు లబ్ధి చేయాల్సి ఉంది. దీనికి గానూ రూ.37,313 కోట్లు అవసరం కాగా, ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. అన్నదాత సుఖీభవ కింద 53.53 లక్షల రైతులు ఉండగా వీరికి రూ.10,706 కోట్లు అవసరం. కానీ బడ్జెట్‌లో కేవలం రూ.1000 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే ఈ పథకం కూడా ఈ ఏడాది లేనట్లే. ఉచిత బస్సు ప్రయాణం కింద సుమారుగా రూ.2500 కోట్లు అవసరం ఉంటుంది. దీనికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. యువగళం కింద ప్రతి నిరుద్యోగికి రూ.3 వేల చొప్పున సుమారు రూ.7,200 కోట్లు అవసరం ఉంటుంది. కానీ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. సంక్షేమ పెన్షన్ల పథకాల వయస్సును 60 నుంచి 58 ఏళ్ళకు తగ్గిస్తానన్నారు. దీనికి గానూ రూ.12,900 కోట్లు అవసరం ఉంటుంది. 26,00,087 మందికి ఇది వర్తింప చేయాల్సి ఉంటుంది. దీనిపైనా ఎటువంటి స్పందన లేదు.

**ప్రశ్నిస్తానన్నారు. నోరు మెదపడం లేదు:** రైతులకు సంబంధించి గతంలో దాదాపు రూ.1200 కోట్లు ఉచితంగా పంటల భీమాకు ప్రభుత్వం చెల్లించేది. దానికి కూటమి ప్రభుత్వం మంగళం పాడింది. ఈ వాగ్ధానాలు కూటమి పార్టీలు ఇచ్చాయి. ఇదే కూటమిలోని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రశ్నించడానికే పార్టీ పెట్టాను అని చెప్పారు. మరి సూపర్ సిక్స్ హామీలపై ఎందుకు ఆయన నోరు మెదపడం లేదు? ఇదే కూటమిలోని బిజెని ఈ హామీలపై ఏం మాట్లాడటం లేదు. ఈ హామీల ప్రకటన సమయంలోనూ వారు పక్కకు వెళ్ళిపోయారు. ఇప్పుడు వారు దీనిపై పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

**ఆనాడూ హామీలు విస్మరించిన టీడీపీ:** ఇంతకు ముందు సన్ రైజ్ విజన్ సమయంలోనూ టీడీపీ మేనిఫేస్టో రిలీజ్ చేసింది. అప్పుడు అన్ని వ్యవసాయ రుణాల మాఫీ అని హామీ ఇచ్చారు. రుణమాఫీకి రూ.87,612 కోట్లు కావాల్సి ఉండగా, కేవలం రూ.15 వేల కోట్లు మాత్రమే విడుదల చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పేరుతో రైతులకు రుణమాఫీని ఎగ్గొట్టే ప్రయత్నం చేశారు. అలాగే రైతుల రుణ పరపతిని తగ్గించేశారు. పైగా రుణమాఫీ చేసేశామని చెప్పుకున్నారు. రైతులకు సున్నా వడ్డీ రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు. రూ.11,500 కోట్లు రైతులకు అవసరం ఉండగా, కేవలం రూ.630 కోట్లు మాత్రమే ఇచ్చారు. అంటే ఈ పథకాన్ని నిర్వీర్యం చేశారు. స్వామినాథన్ వ్యవసాయ నివేదికను అమలు చేస్తామని, అలాగే రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. కానీ కేవలం రూ.500 కోట్లు మాత్రం అధికారం నుంచి దిగిపోయేప్పుడు నామమాత్రంగా కేటాయించారు. బ్యాంకుల్లో కుదువ పెట్టిన మహిళల బంగారాన్ని ఇంటికి తెప్పిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఒక్కరిదైనా కుదవ పెట్టిన బంగారం ఇంటికి వచ్చిందా? డ్వాక్రా రుణాల మాఫీ అని హామీ ఇచ్చారు.

## మాతృభాషను పరిరక్షించుకుందాం

**విజయవాడ:** తెలుగు భాష, తెలుగు జాతి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత కవులు, రచయితలపై ఉందని 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల గౌర వాధ్యక్షుడు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్‌జిల్లా విజయవాడలో రెండ్రోజుల పాటు నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఆదివారం వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడారు. "చెన్నైలో ఇటీవల ఓ సినీనటి మాట్లాడుతూ.. తమిళనాడుకు తెలుగు వారు పరిచారకులు (సేవకులు)గా వచ్చారని చెప్పారు. అది వాస్తవం కాదు. తమిళనాడును మొదట పాలించింది తెలుగువారే... ఆ తర్వాతే తమిళులు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి అత్యధిక సంఖ్యలో ముఖ్యమంత్రిగా పనిచేసింది కూడా తెలుగువారే. శ్రీకృష్ణ దేవరాయలు, రాణి మంగమ్మ, నాయక రాజులు తెలుగులోనే పరిపాలన చేశారు. తమిళనాట తెలుగు ఓ వెలుగు వెలిగింది తప్ప.. దాస్య ప్రవృత్తితో తెలుగువారు అక్కడ లేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించేందుకు తమిళులెవరూ ముందుకు రాలేదు. సైమన్ కమిషన్ వస్తే గుండుకు ఎదురుగా గుండె చూపిన వ్యక్తి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. ఉప్పు సత్యాగ్రహానికి మహాత్మాగాంధీ పిలుపునిస్తే.. కాశీనాథుని నాగేశ్వరరావు, ప్రకాశం పంతులు, దుర్గాభాయమ్మ నాయకత్వం వహించారు. మద్రాసు నగరంలో ఏ కార్యక్రమమైనా విజయవంతంగా నడిపించిన ఘనత తెలుగువారిది. మనలో భాషాభిమానం, జాతీయాభిమానం తగ్గింది. ఫలితంగా తమిళనాడులో ఉన్న తెలుగువారు.. తెలుగువారని నమోదు చేసుకోకపోవటంతో రెండో స్థానంలో ఉన్న తెలుగు భాష నాలుగో స్థానానికి పడిపోయింది.

